క్లుప్తంగా

మళ్లీ జగనే సీఎం కావాలని మొక్కుకున్నా

- అరకు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి తనూజారాణి

మహారాణిపేట : మళ్లీ జగనే సీఎం కావాలని మొక్కుకున్నట్లు అరకు వైఎస్సార్‌సీపీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ తనూజారాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ అఫీషియల్ కాలనీలోని బెల్లం వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తన తండ్రికి స్టెంట్ వేసినప్పుడు బెల్లం వినాయకుడి గుడికి వచ్చి మొక్కుకున్నానని, ఇప్పుడాయన ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యంగా ఉండి, మళ్లీ అధికారంలోకి రావాలని మొక్కుకున్నట్లు తెలిపారు. సీఎం జగన్‌పై ప్రతిపక్షాలు విసిరిన రాయి వారి సమాధి రాయి అవుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతంలో ఇంతటి అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డేనని డాక్టర్ తనూజరాణి తెలిపారు.

వసతి గృహం నుంచి కుటుంబ సభ్యుల చెంతకు..



రాజన్‌బాబును కుమారుడికి అప్పగిస్తున్న నిర్వాహకులు

సీతమ్మధార : వినికిడి లోపంతో వరంగల్ నుంచి విశాఖ వచ్చిన రాజన్‌బాబుని అతని కుమారుడు అఖిల్‌కు ఆశ్రమ నిర్వాహకులు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్‌కు చెందిన రాజన్‌బాబు వినికిడి లోపంతో ఇల్లు వదిలి ఏప్రిల్ 4న విశాఖ విచ్చేసారు. ద్వారకానగర్ టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో గల ఏయూటీడీ స్వచ్ఛంధ సంస్థ నిర్వహణలోని నిరాశ్రయ గృహంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు అతని కుటుంబ సభ్యులను ఫోన్ చేసి రప్పించారు. ఆశ్రమానికి విచ్చేసిన రాజన్ బాబు కుమారుడు అఖిల్‌కు రాజన్‌బాబును అప్పగించారు. తన తండ్రికి ఆశ్రయం కల్పించిన నిర్వాహకులకు అఖిల్ ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి



నోడల్ అధికారులతో మాట్లాడుతున్న జేసీ మయూర్ అశోక్

మహారాణిపేట: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన బాధ్యతలను పక్కాగా నిర్వర్తించాలని తూర్పు అసెంబ్లీ ఆర్‌వో, జేసీ కె.మయూర్ అశోక్ అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై జేసీ సమీక్షించారు. అనంతరం నోడల్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణ జరుగుతుందన్నారు. రానున్న నెల రోజు చాలా కీలకమన్నారు. అధికారులు బాధ్యతతో పని చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. నోడల్ అధికారి విజయలక్ష్మి, డీఎస్‌వో సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నాటిక ప్రదర్శనలు

మద్దిలపాలెం : విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు మంగళవారం ముగిశాయి. ఆఖరి రోజు ఇంద్రప్రస్థం నాటికను గుంటూరుకు చెందిన అభినయ ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించారు. ప్రతి సన్నివేశాన్ని ఎంతో చక్కగా అభినయం చేసి నటీనటులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ చక్కని కథాంశంతో ఎంతో అద్భుతంగా నటీనటులు వారి పాత్రలకు న్యాయం చేశారని ప్రశంసించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.



వాసుపల్లి గణేష్‌కుమార్‌ను సత్కరిస్తున్న కోడూరు అప్పలరత్నం, సత్యనారాయణ

కూటమికి ఓటమి తప్పదు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్ ఏలుబడిలో ప్రజలు సుఖంగా ఉన్నారని.. అదే సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాలని 30వ వార్డు ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనను ఆప్యాయంగా పలకరించి ఆదరణ కనబరిచారు.

- నియోజకవర్గంలో బంపర్ మెజారిటీ సాధిస్తాం
- దక్షిణం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- 30వ వార్డులో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం
- నీరాజనాలు పలికిన స్థానికులు

మహారాణిపేట : పదవుల కోసం జత కట్టిన కూటమికి ఓటమి తప్పదని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం (కొండమ్మ) ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి నియోజకవర్గంలో అఖండ మెజారిటీ సాధించడంతో పాటు 175 నియోజకవర్గాల్లో మొదటి స్థానం దక్కించుకుంటామన్నారు. తాడి వీధి, ఏనుగుల వీధి, రజకవీధి, వార్డుబాయ్ కాలనీ, శాలిపేట, కేజీహెచ్ డౌన్, అఫీషియల్ కాలనీ, జాలరి పేట ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.

జనసేనకు ఓటమి తప్పదు..

దక్షిణ నియోజకవర్గంలో జనసేన కూటమికి ఓటమి తప్పదన్నారు. 30వ వార్డు నుంచి ఒక్క ఓటు తన కన్నా జనసేన పార్టీ నాయకుడికి వచ్చినా రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. నాయకులను అన్నా, అక్కా, చెల్లి అని పిలుచుకునే స్థానిక ప్రజల ఆశీస్సులు తమకు మెండుగా ఉన్నాయన్నారు. దక్షిణంలో వైఎస్సార్‌సీపీ జెండా కచ్చితంగా ఎగరేస్తామని వాసుపల్లి స్పష్టం చేశారు. పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ జనంలో ఉండి, ప్రజలతో పాటు నడిచే నాయకత్వం 30వ వార్డులో ఉందన్నారు. దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు బొత్స ఝాన్సీకి బంపర్ మెజారిటీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, పార్టీ వార్డు సీనియర్ నాయకులు దశమంతల మాణిక్యాలు, పెంటపల్లి సత్యనారాయణ, పులి రాజు, దశమంతుల చిన్ని, ఆనంద్, దిలీప్, వెంకట అప్పారావు, శంకరరావు, రవితేజ, రాము, సీత రామలక్ష్మి, మణి, మీనా, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లికి అడుగడుగునా నీరాజనం



వృద్ధ దంపతులను ఓటు అడుగుతున్న వాసుపల్లి

ప్రచారంలో భాగంగా తమ ప్రాంతానికి విచ్చేసిన వాసుపల్లి, ఇతర నాయకులకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు. సూపర్ బజార్ ఎదురుగా ఉన్న బడ్డీలో వాసుపల్లి గణేష్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీ వత్సవ్ టీ తాగి వ్యాపారితో ముచ్చటించడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగనన్న బస్సు యాత్రకు వస్తున్న జనాదరణ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందన్నారు.



గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న వాసుపల్లి

సీతారాముల కల్యాణానికి వేళాయె



బంగారుమెట్టలోని శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఏర్పాట్లు



సీతారాముల కల్యాణ విందుకు పూర్ణాలు తయారు చేస్తున్న బంగారుమెట్ట మహిళలు

- ముస్తాబైన రాముల వారి ఆలయాలు

అల్లిపురం : బుధవారం ఉదయం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అల్లిపురం మెయిన్‌రోడ్డులో గల శ్రీ రామాలయం, బల్లిగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం దత్తత దేవాలయం కోదండ రామాలయం, బంగారుమెట్ట, శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం, గోవింద్‌రోడ్డులో గల రాంరాం మందిరంలో చలువ పందిళ్లు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. రాములోరి పెళ్లికి ఊరంతా పెద్దలే అన్నట్లు తలో పని చేపడుతున్నారు. వీధులన్నీ కోలాహలంగా కనిపిస్తున్నాయి. బంగారుమెట్టలో మహిళలు సీతారాముల కల్యాణ విందుకు పూర్ణం బూర్లు తయారు చేస్తూ సందడి చేశారు.

మహిళా కళాశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ

డాబాగార్డెన్స్ : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నోడల్ రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సింగిల్ మేజర్ సబ్జెక్ట్స్‌పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. శిక్షణలో భాగంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి ఎకనామిక్స్ అధ్యాపకులు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ విద్యార్థులకు సింగిల్ మేజర్ సిస్టం ప్రవేశపెట్టారని, ఈ నెల 22 వరకు అధ్యాపకులకు వీటిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌సీ కో ఆర్డినేటర్ డాక్టర్ కేఎల్ సిరి, రీసోర్స్ పర్సన్లు డాక్టర్ కె. చక్రపతి, డాక్టర్ కె. చిరంజీవులు, ఆదిలక్ష్మి, బి. రాజారావు, జె. స్వరూప, జేకేసీ మెంటార్ డి. ప్రజ్ఞ, బి. సునీల్ తదితరులు పాల్గొన్నారు



శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు

సిరులతల్లికి అష్టదళ పద్మారాధన

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

తాగునీటి సరఫరాకు అంతరాయం

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ జోన్-3 పరిధిలోమంచి నీరు సరఫరా చేసే 600 ఎంఎం డయా జీఆర్‌పీ పంపింగ్ మెయిన్ పైపులైన్ మరమ్మతులకు గురైన సందర్భంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా 18, 19 తేదీల్లో పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని చెప్పారు. ఈ నెల 18న 16వ వార్డులోని (కొంత భాగం) కేఆర్ఎం కాలనీ, శివాలయం, 17వ వార్డులో ఆదర్శనగర్, ఎంవీపీ కాలనీ సెక్టార్-8, 19వ వార్డు పెదజాలారిపేట, ఎల్‌బీ కాలనీ, ఎంవీపీ కాలనీ సెక్టార్-12, 20వ వార్డులో చినవాల్తేర్, ఈస్ట్‌పాయింట్ కాలనీ, పెద వాల్తేర్ ప్రాంతాలకు మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందన్నారు. అలాగే 19న 22వ వార్డులోని (కొంత భాగం), న్యూరేసపువానిపాలెం, పిఠాపురం కాలనీ, పిఠాపురం వుడా క్వార్టర్స్, పీతలవానిపాలెం, శివాజీపాలెం, 23వ వార్డులోని (కొంత భాగం), మద్దిలపాలెం, ఆటోమొబైల్ రోడ్డు, కృష్ణా కాలేజీ రోడ్డు, మద్దిలపాలెం ఆర్‌టీసీ డిపో రోడ్డు, గాయత్రి స్కూల్‌రోడ్డు, పెద్ద నుయ్యి ప్రాంతం, 24వ వార్డులోని చైతన్యనగర్ తదితర ప్రాంతాల్లో తాగునీటికి అంతరాయం ఏర్పడనుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా అవుతుందన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



38వ వార్డు నుంచి పార్టీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు



వాసుపల్లికి 37వ వార్డు మత్స్యకారుల మద్దతు



35వ వార్డు నుంచి పార్టీలో చేరిన వారితో వాసుపల్లి గణేష్‌కుమార్



చిలకపేట నివాసులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి

అల్లిపురం : ప్రజల కష్టాలు తీరేలా వైఎస్సార్‌సీపీ రూపొందించిన మేనిఫెస్టోను చంద్రబాబు టిష్యూ పేపర్‌లా చూస్తారని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 33వ వార్డు టీడీపీ, జనసేన పార్టీల నుంచి భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరిన యువత, మహిళలను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జేసీఎస్ మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం, వార్డు సీనియర్ నాయకుడు బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు రమణారెడ్డి, శ్రీహరిరెడ్డి, కె. శ్రీను, కణితి బ్రహ్మం, పాల్తేటి ఊర్వశి, శివ పాల్గొన్నారు.

39వ వార్డు నుంచి..

మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో చిలకపేట నుంచి 68 కుటుంబాలు పార్టీలో చేరారు. వారిని వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

35వ వార్డు నుంచి..

వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో కోరంగి కిరణ్, అలపాన దుర్గప్రసాద్, సీహెచ్ కరుణ, టి.అప్పారావు, కోరంగి సతీష్, పి.శ్రీను, పి.కుమార్, గాలి దుర్గాప్రసాద్, పి.రాజు, ఇల్లా గోవింద్ తదితరులను వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

37వ వార్డు నుంచి..

వార్డు నాయకులు కాసారపు వాసు ఆధ్వర్యంలో నొల్లి పోతుస్వామి, చెన్నా జానకీరామ్‌ల సమక్షంలో మత్స్యకారులు పార్టీలో చేరారు.

38వ వార్డు నుంచి..


టీడీపీ, జనసేనలో ఇమడలేక, జననేతపై చంద్రబాబు చేస్తున్న కుళ్లు రాజకీయాలకు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు 38వ వార్డు నుంచి పార్టీలో చేరారు.

వాసుపల్లికి ముస్లింల మద్దతు..

36వ వార్డు నుంచి ముస్లిం మైనార్టీలు వాసుపల్లికి మద్దతు తెలిపారు. నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలంతా వాసుపల్లి వెంటే ఉన్నామని ఎండీ సఖిల్, ఎండీ జాకీమ్, అనీష్, జమీల్, ఖాసీం, మెహరుల్లా తదితరులు తెలిపారు.

30వ వార్డు నుంచి..

వార్డు కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం ఆధ్వర్యంలో ఆనంద్ సారథ్యంలో వంద మందికి పైగా పార్టీలో చేరారు.



వాసుపల్లికి మద్దతు తెలియజేస్తున్న ముస్లింలు



పార్టీలో చేరిన 33వ వార్డు జనసేన, టీడీపీ కార్యకర్తలతో వాసుపల్లి

మరింత సంక్షేమానికి జగనన్నే రావాలి

- వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం



దొండపర్తిలో ప్రచారం చేస్తున్న 27వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి, నాయకులు



36వ వార్డు చెంగల్రావుపేటలో ప్రచారం చేస్తున్న మేరీజోన్స్, రాజు



37వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న చెన్నా జానకీరామ్, పార్టీ నాయకులు



28వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు తదితరులు



34వ వార్డులో ప్రచారం చేస్తున్న తోట పద్మావతి



కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో వెంకటేశ్వరమెట్టపై ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



ప్రచారం చేస్తున్న బోర విజయలక్ష్మి తదితరులు



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం తదితరులు

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు, జేసీఎస్ సౌత్ ఇన్‌చార్జి నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. దొండపర్తిలోని అల్లూరి వీధి, రామాలయం వీధి, కుప్పిలి వారి వీధిలో ప్రచారం చేస్తూ విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా ఐటీ విభాగం కార్యదర్శి పిల్లి అజయ్‌రెడ్డి, వార్డు ప్రచార కమిటీ సభ్యుడు కె. మధు, 144, 145 సచివాలయాల కన్వీనర్లు దాసు విజయభాస్కర్, చిట్టిబోయిన శివశంకర్, వార్డు మహిళా అధ్యక్షురాలు కనకమహాలక్ష్మి, పార్టీ నాయకుడు వాక కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనలు..

దొండపర్తిలోని ఎప్టేర్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని, బొత్స ఝాన్సీ, వాసుపల్లి విజయం సాధించాలని సిస్టర్ కె.లలిత సుధాకర్ ప్రార్థనలు చేశారు. నీలాపు సర్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

36వ వార్డులో..

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ మంగళవారం చెంగల్రావుపేటలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

జీవీఎంసీ 29వ వార్డులోని ఓల్డ్ ప్రేమా ఆస్పత్రి, వెంకటపతిరాజునగర్, ఆంథోనీనగర్ తదితర ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, గుమ్మడి చంద్రమౌళి, నడుపూరి రాజు, బుజ్జి, ఉరికిటి శివ, పండు, ఎస్‌వీఆర్ మూర్తి, జయంతి, మహేశ్వరి, తాతారావు, సూర్యకళ, వడ్డాది శివ పాల్గొన్నారు.

37వ వార్డులో..

జీవీఎంసీ 37వ వార్డులో వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ రెల్లివీధి, జబ్బర్‌తోట తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఆకుల ఏసు, రామచంద్రరావు, ఆనంద్, దేవకుమార్ పాల్గొన్నారు.

34వ వార్డులో..

అల్లిపురం : జీవీఎంసీ 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో నేతాజీనగర్, ద్రోణంరాజు కాలనీ, చర్చి రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకుడు లింగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో..

నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి, బల్లిగిరి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆదారి వెంకట మహేష్ ఆధ్వర్యంలో అమ్మవారివీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. గైరమ్మ, మంగం పార్వతి, రొంగలి శ్రీనివాసరావు, ఘంటసాల నాగేంద్ర, గజ్జల బాలనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పచ్చిరిపల్లి రామారావు ఆధ్వర్యంలో..

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రామారావు, ఎం.రమేష్ ఆధ్వర్యంలో అల్లిపురం మెయిన్ రోడ్డు, బంగారుమెట్టలో ప్రచారం చేశారు.

కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో..

క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో బంగారుమెట్టపై ఎన్నికల ప్రచారం చేశారు. బొడ్డేటి ప్రసాద్, పాల శ్రీహరిరెడ్డి, ఎల్లంకి చిన్నమ్ములు, పాల్తేటి ఊర్వశి, శివ, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ పాల్గొన్నారు.

39వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం నల్లవారివీధి, రుద్రవారివీధి, కుర్పామార్కెట్, రాణిబొమ్మ, వాడవీధి, గానుగలవీధి ప్రాంతాల్లో మంగళవారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

35వ వార్డులో..

జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఎండను సైతం లెక్క చేయకుండా ప్రజలను కలుసుకున్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కనకరెడ్డి, పార్టీ శ్రేణులు

సంఘ సంస్కర్త 'కందుకూరి'

ఏయూ క్యాంపస్: సంఘ సంస్కర్త, దార్శనికుడు కందుకూరి వీరేశలింగం అని ఏయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్ర అప్పారావు అన్నారు. మంగళవారం విభాగంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి కార్యక్రమం జరిగింది. ముందుగా కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ యుగకర్తగా, స్ఫూర్తి ప్రదాతగా కందుకూరి నిలుస్తారన్నారు. విభాగ ఆచార్యులు వెలమల సిమ్మన్న మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో కష్టాలను కందుకూరి అనుభవించారన్నారు. డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఆచార్యుడు డాక్టర్ పి.గోపాలనాయుడు మాట్లాడుతూ రచన, పత్రికా రంగాలను నిర్వహిస్తూ సమాజ సంస్కరణ చేసిన అభ్యుదయ వాదిగా కందుకూరిని కొనియాడారు. డాక్టర్ ఈశ్వరమ్మ, బి.వెంకటస్వామి, కె.రత్నశేఖర్, పి.లావణ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్సవ విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా కళాశాలలో..

మద్దిలపాలెం : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో పలువురు అతిథులు పాల్గొన్నారు.

నేడు ముత్యమాంబ తొలేళ్లు

కంచరపాలెం : కంచరపాలెం ముత్యమాంబ అమ్మవారి వార్షిక నవరాత్రి జాతర మహోత్సవాల పోస్టర్‌ను గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు దాడి సూర్య అప్పారావు, మళ్ల శంకరరావు ఆవిష్కరించారు. బుధవారం ముత్యమాంబ తొలేళ్ల జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు, పుట్టబంగారం ఆలయం వద్ద పూజాధికాలు జరపనున్నారు. గురువారం ప్రధాన జాతర నిర్వహిస్తామని, ఈనెల 25ను అమ్మవారి మారువారం జాతర, అన్నదానం నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. కార్యక్రమంలో భీశెట్టి శ్రీనివాసరావు, శరకం శ్రీనివాసరావు, పాలమరశెట్టి ఉమారమేష్, దాడి వెంకటరావు, కాళ్ల శ్రీనివాసరావు, పెంటకోట నర్సింగరావు, పాలక వర్గ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.